VISALAANDHRA Phone 6378 ఉదయం Regd. No. H 203

విశాలాంధ్ర

నంపుటి 17, నంచిక 282] విజయవాడ 23—1—1968 మంగళవారం [6 పేజీలు 12 పై.

వైద్య, ఆరోగ్య, వైజ్ఞానిక ప్రదర్శనము
మెడికల్ కాలేజి, గుంటూరు.
ఫిబ్రవరి 12 నుండి 16 వరకు
నిర్వహింపబడును.
ప్రవేశరుసుము : 50 పైసలు మాత్రమే
గమనిక : మీ ఆరోగ్యము వైద్య నిపుణులచే సంపూర్ణముగ పరీక్షింపబడును.

100% టెరిలిన్ సూటింగులకు, షర్టింగులకు
లక్ష్మీ జనరల్ స్టోర్సు
గవర్నరుపేట : విజయవాడ

ధనిక రైతుల సాంఘిక రాజకీయ ప్రభావం నుండి

వ్యవసాయకార్మిక, పేద, మధ్య రైతాంగ విముక్తికై ప్రజాఉద్యమనిర్మాణం

నేటి తక్షణ కర్తవ్యమని ప్రదేశ్ కమ్యూనిస్టు 11 వ మహాసభలో శ్రీరాజశేఖర్ రెడ్డి ఉద్ఘాటన

అతివాద ప్రజాతంత్ర పక్షాల ఐక్యతకు ప్రజా సమీకరణ అవసరమని పిలుపు

విమలానగర్ జనవరి 21

గ్రామసీమలలో ధనిక రైతులు కాంగ్రెస్‌కు ప్రధానమైన సాంఘిక పునాది అనీ, వ్యవసాయకార్మిక, పేద, మధ్యతరగతి రైతులపై పోరికపున్న రాజకీయ, సాంఘిక ప్రభావాన్నుండి ఈ వర్గాలను విముక్తి చేసేందుకు ప్రకాశోద్యమం నిర్మించాలని, అదే పార్టీముందున్న నేటి కీలక కర్తవ్యమని ఏలూరులో జరుగుతున్న ప్రదేశ్ కమ్యూనిస్టు మహాసభలో ఈ రోజు ఉదయం రాజకీయ తీర్మానాన్ని ప్రవేశపెడుతూ రాష్ట్ర కమ్యూనిస్టుసమితి కార్యదర్శి శ్రీ నీలం రాజశేఖరరెడ్డి ఉద్ఘాటించారు.

ఈనాడు కాంగ్రెస్ పాలనపట్ల బాధపడిన వర్గం ఈ గ్రామీణ పెట్టుబడిదారీ వర్గమేనని. యిది ద్విముఖ స్వభావాన్ని కలిగియున్నదని, అందువల్ల గుత్త వ్యతిరేక, ఉద్యమాలలో యీ వర్గాన్ని ఐక్యతా దృష్టితో పురోగమింపచేయటికి పదాన రాజకీయ కర్తవ్యం దృష్ట్యా, వ్యవసాయ కార్మిక పేద మధ్యతరగతి రైతులను సంఘటిత పరచి, వీరికి వ్యతిరేకంగా పోరాటం సాగించాలని అన్నారు.

గత ఎన్నికల అనంతరం, అవిచ్ఛిన్నంగా సాగుతున్న గుత్తధనాల అంతమొందించడంపట్టి, తరువాత వచ్చిన కాంగ్రెసేతర ప్రభుత్వాల అనుభవం రామక సమ్మిళిత గతి ఉద్యోగుల ఆందోళన, ఆహార ఉద్యమాలు, రాజకీయ చైతన్యం కనపడుతున్నవి. విద్యార్థి ఉద్యమాలు, దేశ రాజకీయాలలో కూడిన మలుపును వ్యక్తం చేస్తున్నాయనీ ముఖ్యంగా కాంగ్రెస్‌పై వత్తిడి యాంగా అతి వాద ప్రజాతంత్ర పక్షాల ఐక్యత సాధించడానికి సిద్ధ మౌతున్న ప్రజా సమీకరణ, ప్రజా ఉద్యమాల నిర్వహణ అవసరమని చెప్పారు.

ఐక్యతకై పాటుపడే యీ పోరాటం, ఐక్యతా వాదాన్ని వ్యతిరేకించే విపరీతవాదం వ్యతిరేకంగా జరిగే పోరాటమే నని, సంయుక్త కార్యాచరణ ద్వారా ప్రజా పక్షపాతి వర్గ యీ ఐక్యతా వ్యతిరేక శక్తులు ఉమ్మడి కార్యాచరణలో పాల్గొనక తప్పదని అన్నారు.

మన వికాల ప్రజా పోరాటాలు కేవలం యేవో కొన్ని తాత్కాలిక సమస్యలపైగాక, కనీస కార్యక్రమం ప్రాతిపదికన కాంగ్రెస్‌ను ప్రత్యామ్నాయంగా రాజకీయ శక్తిని కలుగచేయాలని చెప్పారు.

ప్రతినిధుల ప్రసంగాలు

ఉదయం రాష్ట్ర కమ్యూనిస్టు నాయకులు శ్రీ గుజ్జల యల్లమందారెడ్డి ప్రవేశపెట్టిన కమ్యూనిస్టుపార్టీ కార్యకలాపాల నివేదికపైన, తర్వాత ప్రవేశపెట్టిన రాజకీయ తీర్మానంపైన జరిగిన చర్చలో అనేక మంది ప్రతినిధులు పాల్గొన్నారు.

గ్రామీణ రంగంలో వస్తున్న మార్పులు, సమీకరణం, సూక్ష్మంగా తమ అనుభవాలను తోడించి వివరించారు

ముఖ్యంగా విభిన్న ప్రజా రంగాలలో ప్రత్యేకంగా వ్యవసాయకార్మికుల, గిరిజనుల సమస్యలపైన పార్టీ తన కార్యక్రమాన్ని కేంద్రీకరించి ఎలా చేయాలని చెప్పారు.

చర్చలలో పాల్గొన్నవక్తలలో ఆంధ్రలోని రాజకీయ తీర్మానంలోని సూత్రీకరణలను విలువడుతూ, స్థానిక ఉద్యమాలలో తమ అనుభవాలను వివరిస్తూ ప్రసంగించారు.

మహిళా ప్రతినిధి పార్వతమ్మ ప్రసంగం

అనంతపురం ప్రతినిధి పార్వతమ్మ ప్రసంగిస్తూ మహిళారంగంలో పార్టీ బలోపేతానికి కేంద్రీకరించి పని చేయాలని విజ్ఞప్తి చేశారు.

మేకపూరి బాబు, పి. నరసయ్య గిరిజన సమస్యలపైన పార్టీ కర్తవ్యాన్ని వివరించారు

శ్రీ సైనికి లక్ష్మణస్వామి, కోరుకొండ సూర్యనారాయణ, మాదాలెంపాటి బాలభాస్కరరావు, కె యార్ చుక్కా హేంద్ర, పెద్దపాటి వెంకటరావు, వి. గోపాలం, ఆదుర్తి రామచంద్రారెడ్డి, పి. పి. కనకయ్య, మహబూబ్ అలీ, పార్టీ వ్యవసాయ కార్మికుల సమస్య, సాంస్కృతిక పారిశ్రామిక, కార్మిక సమస్యలపై పార్టీ కర్తవ్యాలను వివరించారు.

నిర్మాణ నివేదిక

శ్రీ తమ్మారెడ్డి చే ప్రతిపాదన

విమలానగర్, జనవరి 22

పార్టీముందున్న కర్తవ్యాల నిర్వహణకు అనుగుణంగా పార్టీ నిర్మాణాన్ని పటిష్టవంతం చేయటానికి తీసుకోవలసిన చర్యలను సూచించుతూ ప్రదేశ్ కమ్యూనిస్టుపార్టీ మహాసభలో నేడు శ్రీ తమ్మారెడ్డి వత్సనారాయణ నివేదిక ప్రవేశపెట్టారు.

ప్రతి స్థాయిలో పార్టీ యిచ్చిన కార్యక్రమం అమలు జరిగేట్లు పార్టీ నిర్మాణ సౌష్టవం పెంచాలని శ్రీ తమ్మారెడ్డి అన్నారు.

నివేదికపై జరిగిన చర్చలో సీయుతులు నీలం రాజశేఖర్, వై. వి. కృష్ణారావు దాసరి నాగభూషణరావు, ఎల్లా సుందరారెడ్డి, కొండపల్లి గోపాలరావు, పల్లి వాగేశ్వరరావు చుండూరు నరసింహారావు గుజ్జల సుబ్బారెడ్డి, పి. సుందర్శన్ జాక్ కంకర్ కోండ్రు సుబ్బారావు, యం. సాగిరెడ్డి, వడ్లమాని వెంకటరావు, నిజాంఆలి, పి. హెచ్. వెంకట్రామారావు స్థానిక సమస్యలు పాల్గొన్నారు.

సమ్యాహ్నం సుందరయ్య ప్రతినిధులు మరియు కమిషన్లు విడిపోయి వారి కార్యకలాపాలు రాజకీయతీర్మానం, నిర్మాణ నివేదికపై వివరంగా చర్చలు జరుపుతారు, రేపు, ఎల్లుండి కూడా కమిషన్లలో చర్చలు జరుగుతాయి

నిన్న మధ్యాహ్నం, పార్టీనాయకత్వం, కార్య కర్తలపై ఏ జరిగిన చర్చలో సీయుతులు పి. పొన్నారావు, వీరారెడ్డి, కె నాగేశ్వరరావు, యస్. కిషన్, యస్. కిషన్‌రావు, యస్. కిషన్‌రెడ్డి, ఎల్లా సుందరారెడ్డి, పి. యస్. శర్మ, సి. హనుమంతరావు పాల్గొన్నారు.

వ్యాసంకుల జాతీయీకరణ సెమినార్

గుంటూరు మెడికల్ కాలేజి నుండి దేశీయ వ్యవస్థకు విరుద్ధమైన కల్పించడానికి, ఆసుపత్రి ఎక్కడాలకు అవసరమైన అర్హత వసతుల పేరగడకు వ్యాసంకుల జాతీయీకరణ తక్షణం అవసరమని మహాసభ తీర్మానించింది

తీర్మానాన్ని డాక్టర్ రాజబహదూర్ గౌడ్ ప్రతిపాదించారు.



ప్రదేశ్ కమ్యూనిస్టు మహాసభకు హాజరైన ప్రతినిధులు : జెండా ప్రతిష్ఠాపన దృశ్యం

హైద్రాబాద్‌కు శ్రీడాంగే రాక

హైదరాబాద్, జనవరి 22

ఏలూరులో జరుగుతున్న రాష్ట్ర కమ్యూనిస్టు పార్టీ 11 వ. మహాసభలో పాల్గొనేందుకు భారత కమ్యూనిస్టు పార్టీ అధ్యక్షులు శ్రీ డాంగే బొంబాయినుండి బయలుదేరి నేటి సాయంత్రం 5 గంటలకు హైద్రాబాద్ చేరారు. అక్కడినుండి కారులో ఏలూరు బయలుదేరుతారు.

విమానాశ్రయంలో ప్రముఖ రెడ్ యూనియన్ నాయకులు యన్. సత్యనారాయణ రెడ్డి, నారాయణ ప్రసాద్‌లు స్వాగతం చెప్పారు.

బెంగుళూరులో విద్యార్థులపై కాల్పులు

విషపు రూపం ధరించిన హిందీ వ్యతిరేక ఆందోళన

బెంగుళూరు జనవరి 22

హిందీ వ్యతిరేక ఆందోళనోద్యమం బెంగుళూరులో తీవ్రరూపం ధరించింది. విద్యార్థులపై నేడు పోలీసులు లాఠీఛార్జీ జరిపారు. 200 రౌండు కాల్పులు జరిపారు. ప్రమాదం లేదు.

తుపాకి కాల్పులు జరిపారు. కాల్పుల్లో ఒక వ్యక్తి గాయపడ్డారని వినికిడి. అయితే రిజర్వుడ్ పోలీసు కమిషనర్ దానిని విరాకరించారు.

బెంగుళూరు విశ్వవిద్యాలయం ఎదుట విద్యార్థులు పోలీసులపైన, వాహనాలపైన, పెద్దఎత్తున రాళ్ళు విసిరారని, వారిని చెదరగొట్టడానికి లాఠీఛార్జీ బాష్పవాయువు ప్రయోగించవలసి వచ్చిందని పోలీసులు చెబుతున్నారు.

121 మంది పోలీసులతోసహా 200 మందికి పైగా గాయపడ్డారని తెలుపుతున్నారు.

యూనివర్శిటీ ఆవరణలోనికి పోలీసులు ప్రవేశించడాన్ని వైస్‌ఛాన్సలర్ త్రీమతి నోట్ శివ అభ్యంతరం చెప్పినప్పటికీ పోలీసులు ప్రవేశించి విద్యార్థులను కొట్టారు.

హిందీకి వ్యతిరేకంగా విద్యార్థులు తలపెట్టిన శాంతియుత ఆందోళన అకస్మాత్తుగా తీవ్ర రూపందరించింది. ప్రదర్శనల్లో కొందరు విద్యార్థులు కాని ఇతరులు చేరారని చెప్పబడుతున్నది.

విద్యాలయాల మూసివేత

బెంగుళూరు విశ్వవిద్యాలయం హద్దులలోని కళాశాలలన్నింటికి రేపటి నుండి జనవరి 27 వరకు మూసివేశారు.

టిటోకు ఢిల్లీలో ఘన స్వాగతం

న్యూఢిల్లీ, జనవరి 22

భారతదేశంలో 5 రోజులపాటు అధికారపర్యటన జరిపేనిమిత్తం యుగోస్లావియా అధ్యక్షుడు మార్షల్ టిటో నెడిక్కడికువచ్చారు అయనతోపాటు శ్రీమతి టిటోకూడావున్నారు. వారికి పాలం విమానాశ్రయంలో రాష్ట్రపతి, ప్రధాని, కాబినెట్ మంత్రులు, బహుళసంఖ్యలో అధికార, అనధికార ప్రముఖులు ఘనస్వాగతమిచ్చారు

21 వర్షాయా తుషారబిందువులుగా టిటో, ఆయన భార్య విమానం నుండి దిగి వచ్చారు.

రాష్ట్రపతి డాక్టర్ జాకీర్ హుస్సేన్ టిటోను పూలమాలాంకృతులనుచేసి కరదీపనం చేశారు

శ్రీమతి మొహాంగ్రాక్ టిటోకు పూలమాల వేశారు.

వందన స్వీకారానికి ప్రత్యేకంగా నిర్మించిన వేదిక వద్దకు టిటో చేరగానే యుగోస్లావియా, భారత దేశాల జాతీయ గీతాలు ఆలపించారు అయన సైనికవందనం స్వీకరించారు.

అనంతరం అధికారులను, దౌత్యోద్యోగులను యుగోస్లావియా రాష్ట్రపతికి పరిచయం చేశారు.

భారత, యుగోస్లావియా బాలలు అనేకమంది ఉభయదేశాల జాతీయ ఎజాకాలను చేబూని స్వాగత ప్రవచనాలు పలికారు.

"భారత, యుగోస్లావియాల మిత్రత్వం జిందాబాద్." "అధ్యక్షుడు టిటో వర్ధిల్లుగాక" అని ఉభయదేశాల బాలలు నినదించారు.

అటిన విదానం, శాంతియుత సహజీవనం ధోరణి అభివృద్ధికి అధ్యక్షుడు టిటో ప్రముఖంగా దోహదం చేశారని రాష్ట్రపతి డాక్టర్ హుస్సేన్, టిటో రంపతులకు స్వాగతం చెబుతూ ప్రసంగించారు.

వైదిక మాటాడుతూ ప్రసంగ మానవాళి చిత్రగత ప్రయోజనాలను నెరవేర్చ లేవను మిగతా 2 వ పేజీలో)

వినోబాభావే పాట్నా రాక

పాట్నా, జనవరి 22

సర్వోదయనాయకులు ఆచార్య వినోబాభావే ముజఫర్‌పూర్ నుండి నేడిక్కడికి వచ్చారు. ఆయనకు ఘనస్వాగతం లభించింది.

బీహారు గవర్నర్ శ్రీ నిత్యానంద కనుంగో, ఆయన భార్య భావేను బందుపు ఆహ్వానించారు.

బీహారు ముఖ్యమంత్రి మహామాయ ప్రసాద్‌సిన్హా ఇతర మంత్రులు, జాతీయవాద నేతలు, కాంగ్రెస్ ప్రతిపక్ష నాయకులు యం. ఎ సిన్హా, ఇతర కాంగ్రెస్ నాయకులు స్వాగత పలికారు.

గిల్ ప్రభుత్వాన్ని రద్దుచేయాలని కోరుతూ 10 లక్షల సంతకాలు

రాష్ట్రపతికి సమర్పిస్తామని పంజాబ్ మాజీ ముఖ్యమంత్రి శ్రీ గుర్నాంసింగ్ ప్రకటన

చండీగఢ్ జనవరి 22

ఐక్యసంఘటన ద్రోహి లక్ష్మణ్‌సింగ్ గిల్ ప్రభుత్వాన్ని రద్దుచేసి రాష్ట్రంలో మధ్యంతర ఎన్నికలు జరపాలని డిమాండ్ చేస్తూ 10 లక్షలమంది సంతకాలతో కూడిన మహజరును వచ్చే మాసంలో పంజాబ్ ప్రజాఐక్యసంఘటన రాష్ట్రపతి డాక్టర్ జాకిర్ హుస్సేన్‌కు సమర్పించనున్నది

మాజీ ముఖ్యమంత్రి శ్రీ గుర్నాంసింగ్ నేడిక్కడ పత్రికా గోష్ఠిలో ఈ విషయాన్ని ప్రకటించారు. సంతకాలతో కూడిన మహజరు చాలా పెద్దది అవుతుందని, దాన్ని రాష్ట్రపతికి తీసుకెళ్ళడానికి ఒక ట్రక్కు అవసరమౌతుందని అయన చెప్పారు.

మహజరు తీసుకువెళ్ళే ట్రక్కు వెంట ఐక్య సంఘటనలోని కమ్యూనిస్టు, ఆకాలీదళ్, జన్‌సంఘ్, ఆర్. యస్. యస్. పి-ల ప్రతినిధులు వెళ్ళాలి శ్రీ గుర్నాంసింగ్ చెప్పారు.

ఫిబ్రవరి మొదటివారంలో ఈ మహజరు రాష్ట్రపతికి సమర్పించ బడుతుందని శ్రీ గుర్నాంసింగ్ చెప్పారు.

లౌకికతత్వంగా పిలువబడ్డ 5 లక్షల సంతకాల సేకరణ జనవరి 31 నాటికి అధికమించిందనీ, వారాలు 10 లక్షలు ఎంచి ప్రజలు ఆ మహజరుపై సంతకాలు చేసి మద్దతునిస్తారని ఆయన అన్నారు.

సూర్యాపేటలోని బేసిక్ ట్రైనింగ్ స్కూల్‌లో ఈ నెల 19 న చోరీ జరిగిందని వార్త.

బీహార్‌లో కాంగ్రెస్ తలపెట్టిన ప్రదర్శనలు వాయిదా

పాట్నా, జనవరి 21

బీహార్‌లో కాంగ్రెస్-సోషలిస్టు జట్ట కూటమికి అనుకూలంగా జనవరి 23న తలపెట్టిన ప్రదర్శనలను, బహిరంగ సభలను వాయిదా వేసినట్లు బీహార్ కాంగ్రెస్‌పార్టీ నాయకుడు శ్రీ మహేష్ ప్రసాద్ నేడిక్కడి పత్రికలకు చెప్పారు.

రాజస్థాన్ ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానం

జైపూర్, జనవరి 22

రాజస్థాన్ శాసనసభలో ప్రతిపక్ష నాయకుడు శ్రీ మదోరావ్ లక్ష్మణసింగ్ నేడు రాష్ట్ర ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానం ప్రతిపాదించారు.

గత శాసన సభ సమావేశంలో గవర్నరు ప్రకటన పేరిట అర్థికంగా లాభకారి కాని భారీ ఖర్చులపై విస్తృత చర్చ జరగనందుకు యీ అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టబడింది

కేరళ శాసనసభ నిరవధిక వాయిదా

తిరువనంతపురం, జనవరి 22

కేరళ శాసన సభ నేడు నిరవధికంగా వాయిదాపడింది. ఈ సమావేశంలో శాసన సభ 7 అధికార బిల్లులను ఆమోదించింది.

గుజరాత్ అసెంబ్లీ సమావేశం వాయిదా

అహ్మదాబాద్, జనవరి 21

గుజరాత్ గవర్నరు శ్రీ మన్మోహన్ నేటి మధ్యాహ్నం శాసనసభ ఇతర సమావేశం ప్రసంగించడానికి లేచారు. ఆయన సభలో ప్రతిపక్ష సభ్యులంతా వాకౌట్ చేశారు.

శాసన సభను తర్వాత సమావేశ పరచడమా? ప్రభుత్వం నిలబడుతుందా పడిపోతుందా? అనే విషయాన్ని పై వాకౌట్ జరిగింది.

ఉత్తరవియత్నాం, వియత్నాంలకు యిటో, సిహనోక్‌ల సుద్దతు

సంయుక్త ప్రకటనలో వ్యక్తీకరణ

బెల్గ్రేడ్, జనవరి 22

ఉత్తరవియత్నాంకు, దక్షిణవియత్నాం జాతీయవిమోచన సంఘటనకు, కాంబోడియా అధినేత సిహనోక్, యుగోస్లావియా అధ్యక్షుడు మార్షల్ టిటోలు పానోయిఫెక్‌లో విడుదల చేసిన సంయుక్తప్రకటనలో తమ సుద్దతును హామీ ఇచ్చారని కూర్చు జర్మనీ వార్తాసంస్థ నేడు తెలిపింది.

ఉత్తరవియత్నాం దక్షిణవియత్నాం జాతీయ విమోచన సంఘటనకు సంపూర్ణ విజయం సాధించే వరకు పోరాడుతుందని ప్రకటన ప్రతిధ్వనం వహిస్తుందని, తమ స్వాతంత్ర్యం కొరకు, లౌకిక సర్వజనత్వాన్ని కాపాడుతకి. విదేశీశక్తుల నుండి ఎలాంటి విధమైన జోక్యం కొరకుండా పోరాడుతామని వారి ప్రకటన పేర్కొన్నారని.

వియత్నాం యుద్ధాన్ని కాంబోడియా కోసికి విస్తృతం చేయడానికి అమెరికా చాగిస్తున్న యుద్ధాక్రమణ దుర్యోధనను, యుద్ధాలను టిటో ఖండించాడు.

అరబ్ రాష్ట్రాలపై ఇజ్రాయిల్ జరిపిన దుర్మార్గపు యుద్ధాన్ని ఉత్తరవియత్నాం ఖండించాడు. ఆక్రమించబడిన భూభాగంనుండి తక్షణం వైదొలగాలని డిమాండ్ చేశారు.

బల్గేరియా, హంగరీ, పోలండ్, చెకోస్లోవేకియా విదేశాలకి తమ వ్యతిరేకతను ప్రకటించాయి.

మార్షల్ టిటో తన 8 రోజుల అధికార పర్యటనను ముగించుకొని కాంబోడియా చేరారు. ఇరుదేశాలకి వర్తమాన సమస్యలు యుద్ధాన్ని ఉత్తరవియత్నాం ఖండించాడు. ఆక్రమించబడిన భూభాగంనుండి తక్షణం వైదొలగాలని డిమాండ్ చేశారు.

బల్గేరియా, హంగరీ, పోలండ్, చెకోస్లోవేకియా విదేశాలకి తమ వ్యతిరేకతను ప్రకటించాయి.

మార్షల్ టిటో తన 8 రోజుల అధికార పర్యటనను ముగించుకొని కాంబోడియా చేరారు. ఇరుదేశాలకి వర్తమాన సమస్యలు యుద్ధాన్ని ఉత్తరవియత్నాం ఖండించాడు. ఆక్రమించబడిన భూభాగంనుండి తక్షణం వైదొలగాలని డిమాండ్ చేశారు.

పత్రికా ఉద్యోగుల సమ్మెపట్ల ఢిల్లీ కార్మికుల సంఘీభావం

న్యూఢిల్లీ, జనవరి 21

వేజ్‌బోర్డు సిఫారసులను అమలుపర్చాలని డిమాండ్‌చేస్తూ 24 వ తేదీ సమ్మెకు సన్నద్ధం అవుతున్న పత్రికా ఉద్యోగులపట్ల సంపూర్ణ సంఘీభావాన్ని వ్యక్తంచేస్తూ ఢిల్లీలోని 24 పైగా ప్రముఖ కార్మిక సంఘాలు నేడొక ప్రకటన చేశాయి

బ్యాంకు ఉద్యోగుల సంఘం, బొగ్గు రవాణా, ఏఐటియుసి, తదితర యూనియన్లు ఈ ఎకటన చేసిన వాటిలో వున్నాయి.

వేజ్‌బోర్డు సిఫారసులను తిరస్కరించిన యజమానుల సంఘం వైఖరిని, కార్మిక నాయకులు ఖండించారు. మొదటినుండి చివరవరకు వేజ్‌బోర్డు పనితో పాల్గొని, తమ వాదనల కనుగుణంగానే సిఫారసులు తయారయినాక వాటినికూడా తిరస్కరించడం అసంగతమని అన్నారు.

వేజ్‌బోర్డు సిఫారసులను యజమానులు అమలుజరిపేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అన్నారు.

పాత్రికేయుల నాయకుని విజ్ఞప్తి

24 వ తేదీ సమ్మెను పూర్తి విజయవంతం చేయవలసిందిగా పాత్రికేయుల జాతీయ సమాఖ్య తమ కార్యవర్గపు శ్రీ యస్ పి. సోలంకి నేడొక ప్రకటన చేశారు.

కొన్ని పత్రికల్లో పాత్రికేయులకు వేజ్‌బోర్డు సిఫారసులు అమలుజరిపేందుకు మేనేజిమెంట్లు అంగీకరించాయని అందువల్ల మా సమ్మెను వాయిదా వేయవలసిన అవసరంలేదని కొంతమంది స్థానాధిపతులు ప్రచారంచేస్తున్నారని, వేజ్‌బోర్డు సిఫారసులు కొందరికిమాత్రమే అమలుజరిపినా, యావత్పత్రికలూ ఇది దేశవ్యాప్తంగా జరిగే కార్యాచరణ అని అన్నారు.

పత్రికా ఉద్యోగులకి సంఘీభావం (మిగతా 2 వ పేజీలో)

విల్సన్ మాస్కో పయనం

లండన్, జనవరి 22

బ్రిటిను ప్రధాని హెరాల్డ్ విల్సన్ నేటి మధ్యాహ్నం 1.50 గం లకు లండన్‌నుండి మాస్కోకు బయలుదేరి వెళ్ళారు.

ఇరువురు అంతర్జాతీయ సమస్యలపై సోవియట్ నాయకులతో విల్సన్ చర్చలు జరపనున్నారు.

మారిషియస్‌లో ఆత్యయికస్థితి ప్రకటన

లండన్, జనవరి 22

హిందూ మహాసముద్రంలో వున్నదీవుల దీవో విశ్వ అత్యయిక పరిస్థితిని ప్రకటించినట్లు నేడిక్కడి అధికార వర్గాలద్వారా తెలియవచ్చింది.

మారిషస్ 18 స్వతంత్రం పొందనున్న ఈ వలస ప్రాంతాల్లో కర్ఫ్యూలు విధించినట్లు గవర్నర్ శాండ్‌రెడ్డి అత్యవసర పరిస్థితిని ప్రకటించినట్లు వారు తెలిపారు.

విమోచనోద్యమం, స్వాతంత్ర్యవ్యతిరేక శక్తుల ఆందోళన కారణాలు చెప్పబడుతున్నవి.

వియత్నాంలో తిష్టకు జాన్సన్ సంకల్పం

— ఫుల్ బ్రైట్ విమర్శ

న్యూయార్క్, జనవరి 21

వియత్నాంలో తిష్టవేసుకు కూర్చోవాలనేదే జాన్సన్ ప్రభుత్వం అభిమతమని తానువిశ్వశించుతున్నానని అమెరికా విదేశ వ్యవహారాల కమిటీ చైర్మన్ విలియమ్ ఫుల్ బ్రైట్ అన్నారు

సేనేట్ కెరిసిజన్ ఇందర్యూలో ఆయన మాట్లాడుతూ "జాన్సన్ ప్రభుత్వం వియత్నాం విషయంలో చేసేది ఒకటే. చెప్పేది ఇంకొకటి" అన్నారు.

"గత నాల్గయిదేండ్ల అనుభవాలే దీనికి తిరుగులేని సాక్ష్యం" అని చెప్పాడు.

అగ్నేయాసియాలో అమెరికా ప్రభుత్వ చర్యలుచూస్తే వియత్నాంలో తిష్టవేసివుండాలనేదే జాన్సన్ అభిమతంగా కన్పిస్తున్నదని అన్నారు

"జాన్సన్ ప్రభుత్వం అమెరికా పత్రికలకు అబద్ధాలు చెబుతున్నదనేమి అన్వయాయా?" అన్న ప్రశ్నకు "అబద్ధాలు" అనే మాటను వాడకపోయినా తన అభిప్రాయం అదేనని చెప్పాడు.

వియత్నాం వ్యవస్థా ఎరిస్థానానికి వంచనపిండువలే శరణ్యమని ఫుల్ బ్రైట్ స్పష్టం చేశాడు.

జాన్సన్ విజయంగా కావాలనుకుంటే వారంరోజుల్లో తన విధానాన్ని మార్చుకోగలరని చెప్పాడు.

జాన్సన్ కపట శాంతి సూచనకు హనోయ్ తిరస్కృతి

టోక్యో, జనవరి 22

వియత్నాంలో శాంతి నాశనకంటూ అమెరికా అధ్యక్షుడు జాన్సన్ చేసిన ప్రతిపాదనను ఉత్తర వియత్నాం తిరస్కరించింది.

ఇటీవల అమెరికా పార్లమెంటుకు జాన్సన్ సందేశం పంపుతూ గత పక్షంరోజులో తాను చేసిన ప్రతిపాదన వియత్నాం శాంతికి ఉపయోగపడగలదని అన్నారు.

బాంబుదాడులు ఆపిన వెంటనే హనోయ్ ప్రభుత్వం శాంతి సంప్రదింపులకు వస్తుందనే గ్యారంటీవుంటే, తాను ఏ మార్పు చేయడాన్ని నిలిపి వేస్తామని జాన్సన్ సెనేట్ ప్రకటనలో అన్నారు.

అమెరికా దాడుల్ని ఆపేశక్యమున్నిస్తుంది తమ బలాలను మరింత కేంద్రీకృతంచేసుకో తప్పనని అన్నారు.

అమెరికా అధ్యక్షుడు ప్రతిపాదనలో కత్తి ఏమీలేదని, దూరప్రదేశాలదాడుల దూరకుండుటకు గుర్తువ వారిని ఒక గాటగట్టడం అమెరికాకు అలవాటేనని ఉత్తర వియత్నాం అధికార వార్తా సంస్థ ఎత్తిచూపింది.

ఒక ప్రక్క శాంతి కావాలంటూ రెండో ప్రక్క ఉత్తర వియత్నాం ప్రాంతాలపైన అగ్నివర్షం కురిపిస్తున్న జాన్సన్ కపటనాటకాన్ని వాస్తవ్యతనం తెలిగ్గా గ్రహించగలరని అన్నది

ఉత్తర వియత్నాం విదేశాంగ మంత్రి ప్రతిపాదనకు మాటగా జవాబు చెప్పలేక అమెరికా అధ్యక్షుడు ఈ దొంగతిరుగుడు నాటకం చేస్తున్నాడివివరించింది.

వియత్నాం యుద్ధానికి సంబంధించి యదార్థ విషయాలు అమెరికా అధ్యక్షుడు జాన్సన్ తన సందేశంలో వాస్తవంగా తెలియ చేయలేనని కూడా ఈ వార్తా సంస్థ తెలిపింది.

చెడుకు పడుతుగా అమెరికా సైన్యాధ్యక్షులు వియత్నాంలో నాడించిన పనులనుగురించి జాన్సన్ గొప్పగా చెప్పుకుంటున్నాడేగాని, కంగారుగా మారి తప్పుతున్న అమెరికా, సైగాన్ సైనిక మూకల గురించి చెప్పటం లేదని అన్నది.

మూడు దశాబ్దాల ఎన్నికలు జరిగాయని చెప్పాడేగాని వియత్నాంలో 3 లక్షల అమెరికా సైనికులు ఉపకిరిగుంచి పేర్కొన్న లేదని అన్నది.

సిసిలీలో తిరిగి భూకంపం

సిసిలీ, జనవరి 21

సిసిలీలో తిరిగి నేడు భూమి కంపించడంతో భయవిహ్వలులయిన ప్రజలు ఇండ్లబయటికి పరుగులు తీశారు.

ఇటీవల తీవ్ర భూకంపానికి గురయిన ప్రజలు యిప్పుడిప్పుడు తిరిగి వస్తులాలను చేయుచున్నారు. నేటి భూకంపంలో భూకంపం మృతిచెందిన వారిలో 201 మంది మృతదేహాలు యిప్పటికి దొరకాలి.

నేటి భూకంపంవల్ల ఏలెత్తి ఒక ఒకరొండ పీటలువారి, వాటిగుండా నల్లర్ వాయువు బయటికి వస్తున్నది.

గత మూడు రోజులుగా భారీ వర్షాలు పడుతున్నయిన ఎద్దాలాలు అవస్థలు మరీ దుర్భరంగా వున్నాయి.

కెనడాలో బ్యాంక్ వడ్డీ రేట్లు పెంపు

ఒట్టావా, జనవరి 22

కెనడాలో బ్యాంక్ వడ్డీరేటును 6 శాతం నుంచి 7 శాతానికి పెంచారు. ప్రభుత్వం గత రాత్రి ఉత్తర్వులు జారీ చేసింది.

ఇటీవల ఎక్కేంజి మార్కెట్లో కాన వస్తున్న పరిణామాలు దృష్ట్యా ఈ నిర్ణయం తీసికొన్నట్లు ప్రభుత్వం ప్రకటించింది.

గిల్ ప్రభుత్వ చర్యకు శ్రీ గుర్నాంసింగ్ నిరసన

చండీగఢ్, జనవరి 22

గిల్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పంజాబ్ ఐక్యసంఘటన నిన్న బ్రహ్మాండమైన ప్రదర్శన జరిపింది. ఈ సందర్భాన్ను విన్న అందిన మీకు ఇచ్చాం. మేము సంగ్రహించిన వివరాలను ఇస్తున్నాం.. సం॥

ఐక్య సంఘటన నాయకుడు, మాజీముఖ్యమంత్రి శ్రీ గుర్నాంసింగ్ గవర్నరుకు మెమొరాండాన్ని సమర్పిస్తూ. ప్రదర్శన శాంతియుతంగా సాగుతుందని హామీ యిచ్చినప్పటికీ రాజకీయ పక్ష ముళ్ళతగిలకుండా చేయటం. నగరంలో ఎక్కడా పోలీసు దళాలను ఉంచడం వల్ల ఆయన తన అసమ్మతిని తెలుపు జేశాయి. ఇవి వాటా సిగ్గుచేటనిమూడా ఆయనగవర్నర్ కు తెలిపాడు

రాష్ట్రవ్యాపితంగా ఐక్య సంఘటన కార్యకర్తలను గిల్ ప్రభుత్వం అరెస్టుచేసింది. పౌరస్వాతంత్రాలను ప్రయోగించింది. ఇంతవిర్యంధ కాండను ప్రయోగించినప్పటికీ నేటి ప్రదర్శనలో ప్రజాసీకం పెద్ద యెత్తున పాల్గొన్నది. బద్ధవ్యతిరేకత్తైన గిల్ ప్రభుత్వాన్ని రద్దు చేయాలనేది తమ ప్రదర్శన వైఖరి అని గవర్నరుకు శ్రీ గుర్నాంసింగ్ తెలిపాడు.

నేటి ప్రదర్శన పంజాబ్లో అరెస్టుల పాలాలేదని గిల్ ప్రభుత్వం మోసపూరితమైన ఒక ప్రకటన చేసింది అయిన అన్నారు.

గిల్ ప్రభుత్వాన్ని రద్దుచేయాలని పంజాబ్ ప్రజాసీకం హాంగ్ స్పష్టంగా ఈ ప్రదర్శన జరుపు చేసింది ఈ ప్రభుత్వం ఎక్కువ కాలం నిలబడలేదని తన దృఢ నిశ్చయాన్ని అయిన ఉద్ఘాటించాడు.

మెమోరాండం

రాష్ట్రపతికి పంపించే మరొక మెమొరాండంపై ఐక్యసంఘటన నాయకులు శ్రీయుతులు గుర్నాంసింగ్, జస్టిస్ సింగ్, రాజేంద్రసింగ్, ఎ. యస్. ఘల్లోట్రా, సర్వంక్ సింగ్, రూపాలాల్ వంతకాలు చేశారు.

ఐక్యసంఘటన నాయకత్వం రాజీనామా చేయబోయేముందు అప్పటి ముఖ్యమంత్రి శ్రీ గుర్నాంసింగ్, రాష్ట్రంలో మధ్యంతర ఎన్నికలు జరపాలని యిచ్చినవలంతోను త్రోసి రాజన్న, నమస్కారాన్ని ఏర్పాటు చేయడానికి జరజాలాన్ని అభ్యర్థించడం వంటి కార్యక్రమాలు చేపట్టడం. రాజ్యాంగ పరిరక్షణ అనే మెమొరాండంలో తెలిపారు. ఈ ప్రకటన కర్య ద్వారా ప్రజాస్వామ్యాన్ని మోసపుత్రుడ మైనని అన్నారు.

ఎన్నికల బెంగాల్, హర్యానాలలో నిన్న కాంగ్రెసేతర ప్రభుత్వాన్ని రాజ్యాంగ విరుద్ధంగా రద్దుచేసిన పుటపక ఎర్పడనుమీ పంజాబ్లో గవర్నర్ తీసుకున్న కర్య అని, ఈ రకమైన కర్య ప్రజాస్వామ్యానికి చాల ప్రమాదకరమని ఆ మెమొరాండంలో తెలిపారు.

పేపాయింపుపార్టీ నాయకత్వాన ఉన్న శ్రీ గిల్ ప్రభుత్వాన్ని రద్దుచేసి, మధ్యంతర ఎన్నికలు తక్షణం నిర్వహించాలని ప్రారంభంలోనే డిమాండ్ చేశాడు.

బస్సుసర్వీసుల రద్దు

నగరంలో అన్ని ప్రాంతాలలోను పండీచేరీ కేంద్ర పాలిత ప్రదేశాలకు అధికారులు పోలీసులు ఉంచారు. ప్రత్యేక రాష్ట్రాలలోని ప్రదర్శనకు జరపడానికి రద్దుచేశారు.

ప్రదర్శన కొనసాగినంతవరకు పోలీసు బందోబస్తులను యేర్పాటుచేశారు. నగరంలోనే బస్సుసర్వీసులను రద్దు చేశారు.

నేటి ప్రదర్శన దృష్ట్యా ముఖ్యమంత్రి శ్రీ లక్ష్మీనారాయణ్ గిల్ తోనూ మంత్రివర్గ సభ్యులందరూ రాజధానిలో లేకుండా వెళ్ళిపోయారు.

కాంగ్రెసేతర ప్రభుత్వాల స్వస్తికి కుట్ర

శ్రీ గోపాలన్ ప్రసంగం

మధురై, జనవరి 21

వివిధ రాష్ట్రాల్లో కాంగ్రెసేతర ప్రభుత్వాలు గత సంవత్సరంలో, రాజ్యాంగరీత్యా తమకు యివ్వబడిన హక్కులు పరిధులనే ప్రజలకు మేలుచేస్తున్నాయని, వారి ఆ ప్రభుత్వాలు బహుసంవత్సరాలుగా కొనసాగితే తప్పకుండా జరిగే స్వార్థపర ఎన్నికల కేంద్రంలోను, రాష్ట్రాలలోను కాంగ్రెసు ఓటమి తప్పదు గుర్తించే. కేంద్ర కాంగ్రెసుప్రభుత్వం వాటిని మాలోయడానికి పూనుకుంటుంది కేరళ మార్క్సిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ ఎ. కె. గోపాలన్ వెల్లడించి చెప్పారు.

దారక రాజ్యాంగం ఒక పద్ధతికి చెందిన వారి ప్రయోజనాలనే కాపాడుతుందనే అంచనాలు పారిపోయేలా ఉంచారు. ప్రత్యేక రాష్ట్రాలలోని ప్రజలకుమేలు రప్పించాడు. ప్రదర్శన కొనసాగినంతవరకు పోలీసు బందోబస్తులను యేర్పాటుచేశారు. నగరంలోనే బస్సుసర్వీసులను రద్దు చేశారు.

నేటి ప్రదర్శన దృష్ట్యా ముఖ్యమంత్రి శ్రీ లక్ష్మీనారాయణ్ గిల్ తోనూ మంత్రివర్గ సభ్యులందరూ రాజధానిలో లేకుండా వెళ్ళిపోయారు.

కాంగ్రెసేతర ప్రభుత్వాల స్వస్తికి కుట్ర

శ్రీ గోపాలన్ ప్రసంగం

మధురై, జనవరి 21

వివిధ రాష్ట్రాల్లో కాంగ్రెసేతర ప్రభుత్వాలు గత సంవత్సరంలో, రాజ్యాంగరీత్యా తమకు యివ్వబడిన హక్కులు పరిధులనే ప్రజలకు మేలుచేస్తున్నాయని, వారి ఆ ప్రభుత్వాలు బహుసంవత్సరాలుగా కొనసాగితే తప్పకుండా జరిగే స్వార్థపర ఎన్నికల కేంద్రంలోను, రాష్ట్రాలలోను కాంగ్రెసు ఓటమి తప్పదు గుర్తించే. కేంద్ర కాంగ్రెసుప్రభుత్వం వాటిని మాలోయడానికి పూనుకుంటుంది కేరళ మార్క్సిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ ఎ. కె. గోపాలన్ వెల్లడించి చెప్పారు.

దారక రాజ్యాంగం ఒక పద్ధతికి చెందిన వారి ప్రయోజనాలనే కాపాడుతుందనే అంచనాలు పారిపోయేలా ఉంచారు. ప్రత్యేక రాష్ట్రాలలోని ప్రజలకుమేలు రప్పించాడు. ప్రదర్శన కొనసాగినంతవరకు పోలీసు బందోబస్తులను యేర్పాటుచేశారు. నగరంలోనే బస్సుసర్వీసులను రద్దు చేశారు.

నేటి ప్రదర్శన దృష్ట్యా ముఖ్యమంత్రి శ్రీ లక్ష్మీనారాయణ్ గిల్ తోనూ మంత్రివర్గ సభ్యులందరూ రాజధానిలో లేకుండా వెళ్ళిపోయారు.

7 కంపెనీలకు పెట్టుబడుల హెచ్చింపుకు అనుమతి

న్యూఢిల్లీ, జనవరి 21

కోట్ల 23 లక్షం రూపాయల పైగా పెట్టుబడిని అధికం చేసుకోవటానికి 7 కంపెనీలకు అనుమతి లభించింది. ఈ కంపెనీలలో అనుమతికి 95 వేల రూపాయల నుండి 6 లక్షం వరకు 18 లక్షల రూపాయలవరకు పైగా పెట్టుబడి పెట్టే ఇన్వెస్టర్లు ఉన్నారని.

ఈ అనుమతి 12 నెలలవరకు అమలులో ఉంటుంది.

అహ్మదాబాద్‌కు చెందిన లాల్‌భాయ్ జీవరామ్ ప్రైవేట్ లిమిటెడ్ తమ ప్రధాన నిర్వహణలోనుండి 6 లక్షల రూపాయల పెట్టుబడిని వృద్ధిచేసుకొనేందుకు అనుమతిని పొందింది

కలకత్తాలోని ఈగిల్ లిమిటెడ్ ఒక కంపెనీ ప్రైవేట్ వంతున 5 లక్షల 61 వేల రూపాయల పెట్టుబడి తీసుకొనటానికి, సిమాహిల్స్ పౌనాన్ ప్రైవేటుకు చెందిన జాతీయ ఎన్నో దినపత్రికల వ్యాపార సంస్థకు 3 లక్షల 23 వేల 612 రూపాయల పెట్టుబడి పెట్టుటకు, ఉదయగిరి (రాజమండ్రి)లోని ఆయుర్వేద నిలయం ప్రైవేటు సంస్థకు 1 లక్షల 52 వేల పెట్టుబడి పెట్టడానికి రాష్ట్ర పరిశ్రమల సంస్థకు 95 వేలు రూపాయల పెట్టుబడిపరం బొంబాయి అసోసియేటెడ్ పబ్లిషింగ్ కంపెనీలు 4 కోట్ల 74 లక్షల, 73 వేల 100 రూపాయల ఈక్విటీషేర్లను ఎంచేసుకు. సుధామ సుగోపాలన్ పరిశ్రమ నాలవసంస్థకు 30 లక్షల పెట్టుబడిపరం చేస్తూగా సంతోషానికి అనుమతులు లభించాయి.

గుంటూరు ఇన్కంటాక్స్ వార్షికసభ జనవరి 22 న జరిగింది ప్రతినిధులు, వక్తలు

మధ్యప్రదేశ్‌లో ఐదుగురి మృతి

రెండుముఠాల కొట్లాటల ఫలితంగా

రాయపూర్, జనవరి 12

బిలాస్‌పూర్ జిల్లా ముంగేలీ ప్రాంతంలో హరిజనులకు, హరిజనులకు మధ్య జరిగిన కొట్లాటల్లో గత రెండురోజుల్లో ఐదుగురు చనిపోయారు. 15 మందికి గాయాలు తగిలాయి.

పై కొట్లాటల కారణంగా ముంగేలీ తహసీల్‌లోని 15 గ్రామాలో జిల్లాపోలీసులు నేడు 144 వ సెక్షన్ జారీచేశారు.

దీన్ దయాళ్ బోరీ ఇనిస్పెక్టరు జనరల్, పోలీసుసూపరింటెండెంటు, తహశీల్దారు వెంటనే కొట్లాటలు జరిగిన ప్రాంతానికి వెళ్ళి ఆ ప్రాంతంలోని పరిస్థితితో ఒకగంటకుముందే నెలకొల్పారు.

మద్యనిషేధం సడలింపుకు మహారాష్ట్ర కాంగ్రెస్ సమ్మతి

బొంబాయి, జనవరి 21

మహారాష్ట్ర ప్రభుత్వం మద్యనిషేధాన్ని సడలిస్తూ ప్రవేశపెట్టిన విధానాన్ని ఐదుగంటలసేపు తీవ్ర చర్చల అనంతరం మహారాష్ట్ర కాంగ్రెసు కార్యవర్గం నేడు ధృవీకరించింది

కార్యవర్గ సభ్యులు 44 మందిలోను 37 మంది సమావేశానికి హాజరై చర్చలలో పాల్గొన్నారు. వారిలో కేంద్ర హోం మంత్రి శ్రీ వై. బి. చవాన్. ముఖ్యమంత్రి శ్రీ వసంత్ నాయక్ కూడా వున్నారు.

సమావేశం ఆమోదించిన ప్రభుత్వ మద్య విధానాన్ని బలపరుస్తూ. కార్యవర్గం ఏకగ్రీవ తీర్మానాన్ని ఆమోదించింది

మహారాష్ట్రలో మద్యనిషేధం అమలుపై 1964 లో ముఖ్యమంత్రిగా వున్నప్పుడు కార్యవర్గం వ్యతిరేకించింది

మహారాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ వి. యన్. గాడ్గిల్ రాష్ట్ర ప్రభుత్వ అభిప్రాయాన్ని ఆమోదిస్తూ చేసిన తీర్మానాన్ని వివరించాడు

లింకు భాషగా ఇంగ్లీషు

కేరళ వాంఛిస్తున్నట్టు ముఖ్యమంత్రి ప్రకటన

తిరువనంతపురం, జనవరి 22

దేశంలో లింకు భాషగా ఇంగ్లీషుకొనసాగించాలని కేరళ ప్రభుత్వం వాంఛిస్తున్నట్టు నేడు కేరళ శాసనసభలో ముఖ్యమంత్రి శ్రీ ఇ. ఎం ఎస్. నంబూద్రిపాద్ తెలియజేశారు.

తమ రాష్ట్రానికి ఎటి హిందీ లేదు వంద బదనపీ ఒకవేళ అటువంటి లేదు వంటివి వాటితోబాటు ఇంగ్లీషు తప్పనిసరిగా కొనసాగించాలనీ కేంద్ర హోం మంత్రి హామీ యిచ్చినట్లు తెలుగుపాటు కాంగ్రెసు నేత యువకుడు శ్రీ కె. యం. జార్జి ప్రశ్నకు సంబూద్రిపాద్ సమాధానం యిచ్చాడు.

కేరళలో ఐక్యసంఘటన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత. ప్రముఖ జిల్లాలో కాపర్ తవ్వి కొంత మంది ఎక్కడ అనుమతి పరిధిలో ప్రశ్నించగా, దానిపై పోలీసు విచారణ జరుగుతోందని సమాధానం చెప్పాడు.

450 మంది టి బెడ్ల వృత్తి

టింకర్ కనుమవద్ద మందులో కూపరోగ్యం

పట్నా, జనవరి 22

ఈ యేడాది జనవరి మొదటి వారంలో టి బెడ్ సు ంచి తప్పించుకుని టింకర్ కనుమగుండా నేపాల్‌కు రావడానికి ప్రయత్నించిన 450 మంది టి బెడ్ వాస్తవ్యులు మంచు కూరుకుని మృతిచెందారని పోలీసులకు తెలియ వచ్చింది.

చైనా ఆక్రమణనుంచి బయటపడాలని ప్రయత్నించిన వీరు మృత్యువు కుక్షిలో అయ్యారు.

వీరు తప్పించుకు పోవడానికి 3 వ సైనికదళాలు ఎక్కువగా కావలా ఉన్న ఈ మార్గాన్నే ఎన్నుకున్నారని అనుమానంతో మంచు ఎక్కువగా కురియడం వలన కనీసం సంఖ్యలో మాత్రం చైనా ప్రజలుకున్నారని వార్తలు తెలుపుతున్నాయి.

మరొక 400 మంది టిబెట్ వాస్తవ్యులు టింకర్ కనుమగుండా నేపాల్ వెళ్ళడానికి భారత ప్రభుత్వ అనుమతి కోరారు. అనుమతికై వారు ఎదురుచూస్తున్నారు.

ఉద్యమాలంటే భయంలేదట

శ్రీ ఘోష్ ప్రకటన

బర్ద్వాన్, జనవరి 21

తోడేళ్ళ ప్రమాదమున్న అడవుల సమీపాన తాను జీవిస్తున్నానని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ ఏ. సి. ఘోష్ నేటి మధ్యాహ్నం యిక్కడికి సమీపంలో జరిగిన బహిరంగ సభలో ప్రసంగిస్తూ అన్నారు.

తాను సమావేశాన్ని జరగనివ్వబోయిన శ్రీ జ్యోతిబాసు వ్యక్తంచేసిన అభిప్రాయాన్ని ప్రస్తావిస్తూ. తోడేళ్ళ బెదరింపుకు తాను బెదరబోనని శ్రీ ఘోష్ అన్నాడు.

ఐక్య సంఘటన ప్రభుత్వానికి ద్రోహం చేసి శ్రీ ఘోష్ గద్దె నధిష్ఠించిన క్షణం నుంచి కలకత్తా 144 వ సెక్షన్ నిషేధాజ్ఞ అమలు జరుపుతున్న విషయం పాఠకులకు విదితమే.

26 న కలకత్తాలో ప్రజా ప్రదర్శన

ఘోష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా మూడోదశ పోరాటానికి నాంది

కలకత్తా, జనవరి 21

పశ్చిమబెంగాల్‌లో శ్రీ పి.సి ఘోష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా. కేంద్ర ప్రభుత్వ కుట్రలను ప్రతిఘటిస్తూ సాగనున్న 3 వ దశ పోరాటం సందర్భంగా జనవరి 26 న కలకత్తాలో పెద్ద ప్రజా ప్రదర్శన జరుగనున్నది.

ఈ విషయాన్ని ఐక్య సంఘటన కన్వీనరు శ్రీ సుధీన్ కుమార్ పత్రికా విలేకరులకు తెలిపారు.

రిపబ్లిక్‌కు ద్రోహంచేసిన వర్గాలను, రాజ్యాంగాన్ని తొలివేయడం, ప్రాథమిక హక్కులను హరించడాన్ని, సామ్రాజ్య వ్యతిరేకంపై ఆధిక్యంగా, రాజకీయంగా, సాంఘికంగా సాగిస్తున్నదాడిని అడ్డుకోవడం పరిణామాలను అమలు చేస్తారు.

ఆ రోజు ఉదయం సభ జరుపుకోడానికి పోలీసులు ఐక్య సంఘటనకు అనుమతి యిచ్చారు. రిపబ్లిక్ దినోత్సవాల సందర్భంగా ఆ రోజు 12 గంటలవరకు 144 వ సెక్షన్ నడలించారని అయన చెప్పారు.

జనవరి 27 నుంచి రాష్ట్ర వ్యాపితంగా కార్మికులు ఉద్యమం ప్రారంభమవుతుంది ప్రాథమికదశలో జిల్లా సబ్‌డివిజన్ కేంద్రాలలో ఈ ఉద్యమం సాగుతుంది తదనంతరం క్రమంగా గ్రామాలకు ప్రాకుతుందని శ్రీ కుమార్ తెలిపాడు.

5 వేల మంది వాలంటీర్ల సిద్ధం

ఈ ఉద్యమంలో పాల్గొనడానికి 5 వేల మంది వాలంటీర్లు తమ సంసిద్ధతను వ్యక్తం చేశారని. ఉద్యమం 5 వారాలాటు సాగుతుందని అయన అన్నారు.

కానసభకు సమాధానమిస్తూ అయన పార్టీ త్రిక సమ్మె జరుగుతుందని అయన తెలిపాడు.

మార్క్సిస్టుపార్టీ ప్రకటన

ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ ప్రభుత్వం సాగిస్తున్న కుట్రలను అమలుతీరాలని జనవరి 26 న రాష్ట్ర వ్యాపితంగా ప్రదర్శనలు, ఊరేగింపులను జరుపనున్నదని పశ్చిమ బెంగాల్ మార్క్సిస్టు పార్టీ కార్యదర్శివర్గం నేడు నిర్ణయించింది.

కాంగ్రెసు అధ్యక్షుని ప్రగల్భాలు

కలకత్తా, జనవరి 22

పశ్చిమ బెంగాల్ ఐక్యసంఘటన నాయకత్వాన సాగనున్న 3 వ దశ పోరాటాన్ని అన్నివిధాలా 6 లక్షలమంది కాంగ్రెసు కార్యకర్తలు వ్యతిరేకిస్తారని పశ్చిమబెంగాల్ కాంగ్రెసు కమిటీ అధ్యక్షుడు. రాష్ట్ర ప్రభుత్వ అధ్యక్షుడు శ్రీ అతుల్యఘోష్ పై ప్రగల్భాలు పలికాడు.

ఒకవేళ 24 వ తేదీ లోపల పాత్రికేయులను, పాత్రికేయులకు వేతనబోర్డు సిఫారసులను అమలుజరపకపోతే. ఇప్పటివరకు ఏ వేతనమిచ్చారో చెప్పగలరా, మీగతా కార్మికులకోసం సంఘటన సమ్మె చేయాలని కోరాడు.

పశ్చిమ బెంగాల్ ఐక్యసంఘటన సంఘీభావం

కలకత్తా, జనవరి 21

న్యాయమైన కోర్కెలు సాధనకు దేశవ్యాప్తంగా జనవరి 24 న విరసన సమ్మె జరపాలని వార్తాపత్రికలు, సంస్థల ఉద్యోగుల సాహసోపేతమైన నిర్ణయానికిస్పందించి పశ్చిమ బెంగాల్ ఐక్యసంఘటన తన సంఘీభావాన్ని వ్యక్తం చేస్తూ నేటిరాత్రి ఒక ప్రకటన చేసింది.

ఐక్యసంఘటన తరపున కన్వీనరు శ్రీ సుధీర్‌కుమార్ పై ప్రకటన చేశాడు.

పత్రికా వియమించిన, ఆమోదించిన వేతనబోర్డు సిఫారసులను అమలుజరపాలని, ఒక వార్తాసంస్థ యజమానులు ఉద్యోగులపై చేసుకున్న ఒప్పందాన్ని అమలుజరపాలని మాత్రమే ఉద్యోగులు డిమాండ్ చేస్తున్నారని, వీరి కోర్కెలు అత్యంత న్యాయ సమ్మతమైనవని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

టిటోకు స్వాగతం

(1 వ పేజీ తరువాయి)

దలో సంప్రదింపులేవీ. అంతర్జాతీయ సహకారం అన్న తత్వంలో సత్యం దేశాల స్వతంత్ర విధానాలు అనుసరించే హక్కు వున్నదని రాష్ట్రపతి పిన్నారు. ఈ భావనలకు దేశం ఉమ్మడిగా చేస్తున్న కృషిలో దాగస్వాములమైనందుకు భారతీయులు మేము గర్వపడుతున్నామని అన్నారు.

ప్రపంచ పరిస్థితులపై భారత్ - యుగోస్లావియాల అభిప్రాయాలు మార్చిడికి, ద్వైపక్ష సంబంధాలు ఇంకా దృఢతరం కావడానికి, అంతర్జాతీయ శాంతి పటిష్టం కావడానికి టిటో పర్యటన పూర్తిగా దోహదం చేయగలదని రాష్ట్రపతి అన్నారు.

అధ్యక్షుడు టిటో సమాధానం చెబుతూ, తాను ప్రధాన మంత్రితోను, ఇతర భారతీయ రాజకీయవేత్తలతోను జరుపబోయే చర్చలు పరస్పర ప్రయోజనకరము కాగల వన్నారు. ప్రపంచ శాంతికి జరిగే పోరాటంలో తమకు దేశాలు దృఢంగా కలిసి వుండడం కొనసాగాలన్నారు.

తాను, తన సహచరులు శుక్రవారంనాడు ఢిల్లీలో రిపబ్లిక్ దినోత్సవాలలో పాల్గొనే అవకాశం లభించినందుకు సంతోషిస్తున్నామని చెప్పారు.

20 నిముషాలాటు ఈ ఉత్సవం జరిగింది. అనంతరం టిటో రాష్ట్రపతి భవనానికి వెళ్ళిపోయారు. వారి కారు పాయింట్ 4.15 గంటలకు విమానాశ్రయం నుండి బయలుదేరింది.

శ్రీమతి గ్రాడ్ టిటో, శ్రీమతి ఇందిరా గాంధీ మరో కారులో అధ్యక్షులకారు వెనువెంట వచ్చారు.

పాత్రికేయుల సమ్మెకు సర్వత్రా సంఘీభావం

(1 వ పేజీ తరువాయి)

యం జరిగిన సమ్మె జరిగితీరుతుందని స్పష్టం చేశాడు.

ఇంతవరకు వత్రికాధిపతిగాని, వార్తా సంస్థ మేనేజ్‌మెంటుగాని అధికారికంగా వేతనబోర్డు సిఫారసులను అమలు జరుపుతామని చెప్పలేదని అన్నాడు.

ఒకవేళ 24 వ తేదీ లోపల పాత్రికేయులను, పాత్రికేయులకు వేతనబోర్డు సిఫారసులను అమలుజరపకపోతే. ఇప్పటివరకు ఏ వేతనమిచ్చారో చెప్పగలరా, మీగతా కార్మికులకోసం సంఘీభావ సమ్మె చేయాలని కోరాడు.

పశ్చిమ బెంగాల్ ఐక్యసంఘటన సంఘీభావం

కలకత్తా, జనవరి 21

న్యాయమైన కోర్కెలు సాధనకు దేశవ్యాప్తంగా జనవరి 24 న విరసన సమ్మె జరపాలని వార్తాపత్రికలు, సంస్థల ఉద్యోగుల సాహసోపేతమైన నిర్ణయానికిస్పందించి పశ్చిమ బెంగాల్ ఐక్యసంఘటన తన సంఘీభావాన్ని వ్యక్తం చేస్తూ నేటిరాత్రి ఒక ప్రకటన చేసింది.

ఐక్యసంఘటన తరపు కన్వీనరు శ్రీ సుధీర్‌కుమార్ పై ప్రకటన చేశాడు.

పత్రికా వియమించిన, ఆమోదించిన వేతనబోర్డు సిఫారసులను అమలుజరపాలని, ఒక వార్తాసంస్థ యజమానులు ఉద్యోగులతో చేసుకున్న ఒప్పందాన్ని అమలుజరపాలని మాత్రమే ఉద్యోగులు డిమాండ్ చేస్తున్నారని, వీరి కోర్కెలు అత్యంత న్యాయ సమ్మతమైనవని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

1967 సం॥లో వియత్ కాంగ్ విజయ పరంపర

హాంకాంగ్, జనవరి 21

దక్షిణ వియత్నాం జాతీయ విముక్తిసంఘం 1967 జనవరినుండి నవంబరుమాసాంతంలోగా కేవలం 85 వేల మంది శత్రు సైనికుల్ని హతమార్చిందనీ, గాయపర్చిందనీ వియత్‌కాంగ్ నేడు తెలిపింది.

దీనంతకు మునుపటి శత్రు సైన్యాలు సంభవించిన నష్టం వివరాలు ఇంకా తెలియ లేదని అన్నది.

వియత్‌కాంగ్ దళాలు చేతిలో తప్పక వారిలోగాని, గాయపడిన వారిలోగాని 170,000 మంది అమెరికన్లు, అమెరికా సంకీర్ణదేశాల సైనికులు వున్నారు.

వియత్‌కాంగ్ దళాలు సాధించిన విజయాలు కారణంగా సైగాన్ ప్రభుత్వ సైన్యాలలో నాశనికి కలుగుతున్నదని అన్నది.

1967 లో వియత్‌కాంగ్ దళాలు కీలక మైన విజయాలు సాధించాలనే లక్ష్యంతో అమెరికా, సైగాన్ సైన్యాలు పూర్తిగా సైన్యం తెచ్చాయనీ వియత్నాంలో అమెరికా బలగాల సంఖ్య పెరిగిన కొద్దీ అమెరికన్ల మరణాల సంఖ్య అధికారికం అవుతున్నదని తెలిపింది.

వియత్నాంలో తిష్టకు జాన్సన్ సంకల్పం

— ఫుల్ బ్రైట్ విమర్శ

న్యూయార్క్, జనవరి 21

వియత్నాంలో తిష్టవేసుకు కూర్చోవాలనేదే జాన్సన్ ప్రభుత్వం అభిమతమని తానువిశ్వశించుతున్నానని అమెరికా విదేశ వ్యవహారాల కమిటీ చైర్మన్ విలియమ్ ఫుల్ బ్రైట్ అన్నారు

సేనేట్ కెరిసిజన్ ఇందర్యూలో ఆయన మాట్లాడుతూ "జాన్సన్ ప్రభుత్వం వియత్నాం విషయంలో చేసేది ఒకటి. చెప్పేది ఇంకొకటి" అన్నారు.

"గత నాల్గయిదేండ్ల అనుభవాలే దీనికి తిరుగులేని సాక్ష్యం" అని చెప్పాడు.

అగ్నేయాసియాలో అమెరికా ప్రభుత్వ చర్యలుచూస్తే వియత్నాంలో తిష్టవేసివుండాలనేదే జాన్సన్ అభిమతంగా కన్పిస్తున్నదని అన్నారు

"జాన్సన్ ప్రభుత్వం అమెరికా పత్రికలకు అబద్ధాలు చెబుతున్నదనేమి అన్వయాయా?" అన్న ప్రశ్నకు "అబద్ధాలు" అనే మాటను వాడకపోయినా తన అభిప్రాయం అదేనని చెప్పాడు.

వియత్నాం వ్యవస్థా ఎరిస్థానానికి వంచనపిండువలే శరణ్యమని ఫుల్ బ్రైట్ స్పష్టం చేశాడు.

జాన్సన్ విజయంగా కావాలనుకుంటే వారంరోజుల్లో తన విధానాన్ని మార్చుకోగలరని చెప్పాడు.

జాన్సన్ కపట శాంతి సూచనకు హనోయ్ తిరస్కృతి

టోక్యో, జనవరి 22

వియత్నాంలో శాంతి నాశనకంటూ అమెరికా అధ్యక్షుడు జాన్సన్ చేసిన ప్రతిపాదనను ఉత్తర వియత్నాం తిరస్కరించింది.

ఇటీవల అమెరికా పార్లమెంటుకు జాన్సన్ సందేశం పంపుతూ గత పక్షంరోజులో తాను చేసిన ప్రతిపాదన వియత్నాం శాంతికి ఉపయోగపడగలదని అన్నారు.

బాంబుదాడులు ఆపిన వెంటనే హనోయ్ ప్రభుత్వం శాంతి సంప్రదింపులకు వస్తుందనే గ్యారంటీవుంటే, తాను ఏ మార్పు చేయడాన్ని నిలిపి వేస్

విశాలాంధ్ర

1968, జనవరి 23 మంగళవారం

ఇంజనీర్లకు నిరుద్యోగం

పనాళికలు మూలపడి, ప్రభుత్వరంగ ప్రాజెక్టుల పని సన్నగిల్లటంతో ఇంజనీరింగ్ పట్టభద్రులలో నిరుద్యోగ సమస్య తీవ్ర రూపం ధరిస్తున్నది.

ఆంధ్రలో ఇప్పటికే 2 వేల మందికి పైగా ఇంజనీరు నిరుద్యోగులైనారు. మరో రెండు వేలమందికి త్వరలో బ్రేకర్ నోటీసు లొస్తాయని అనుకుంటున్నారు పైస్థాయిలోని ఉద్యోగులను క్రింది స్థాయికి నెట్టి వేస్తున్నారు.

కళాశాలల్లో చదువుకుంటున్న ఇంజనీరింగ్ విద్యార్థులు నిరాశతో మధ్యలోనే చదువుకు స్వస్తి చెబుతున్నారనే వార్త అత్యంత హృదయ విదారకరం ఇంజనీరింగ్‌లో ఉన్నత పట్టభద్రులు దాదాపు 15 శాతం పైబడి విదేశాలకు వెళ్ళి అక్కడే స్థిరపడుతున్నారని, స్వదేశానికి రావటానికి ఇష్టపడటంలేదని ప్రభుత్వ నివేదికే తెలియజేస్తున్నది.

ఇంజనీరింగ్ పట్టభద్రుల సంగతే ఇలా ఉంటే యిక సూపర్వైజర్లు సంగతి చెప్పనే అక్కరలేదు వేల సంఖ్యలో సూపర్వైజర్లు ఇప్పటికే నిరుద్యోగానికి గురై ఉన్నారు.

వచ్చే సంవత్సరంనుండి ఇంజనీరింగ్, పాలిటెక్నిక్ కళాశాలల్లో సీట్లను తగ్గించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు కూడా దిలుస్తున్నది

దేశవ్యాపిత నిరుద్యోగ సమస్యలో ఇంజనీరింగ్ పట్టభద్రుల నిరుద్యోగం ఒకభాగం. తాగా ఇంతటి ఉన్నతవిద్య నభ్యసించిన విద్యాధికులు నిరుద్యోగానికి గురికావడమో, లేక విదేశాలకు వలస పోవడమో, కేవలం వారికి మాత్రమేగాక, యావద్దేశానికి ఎంతో నష్టకరం, అవమానకరం కూడా.

ప్రపంచ పెట్టుబడిదారీ వ్యవస్థతో బ్రహ్మముడి వేసుకుని, పారిశ్రామికీకరణ కొనసాగించాలని భారత ప్రభుత్వం వృథాయత్నం చేస్తున్నందువలన కలుగుతున్న అనర్థాలు ఇవన్నీ. పెట్టుబడిదారీ పంథాలో నడుస్తున్న నేటి నడక సమూలంగామారి పెట్టుబడిదారీ యేతర మార్గాన్ని దేశం చేపడితేగాని, నిరుద్యోగ సమస్య పరిష్కారం కాదు.

రాజభరణాలరద్దు బ్యాంకుల జాతీయకరణ, గుత్తవర్గాలపై అదుపువంటి కనీసచర్యలను తీసుకోవటం. సోషలిస్టు దేశాలతో ఇతోధిక వాణిజ్య వర్తక సంబంధాలు పెంచుకోవటం అనే రెండు చర్యలను ప్రభుత్వం తీసుకుంటేగాని, ఉపాధి విస్తరణ ఏ కొంచెమైనా సాధ్యంకాదు.

తమ భవిష్యత్తు తీవ్ర సంక్షోభానికి గురవుతున్న పెటుబడిదారీ వ్యవస్థ పరిధిలో సుఖ ప్రదం కానేరదని, గుత్త వ్యతిరేక పోరాటంలో తామూ భాగస్వాములమని విద్యాధికులైన ఇంజనీరు గుర్తించగలరని ఆశిస్తున్నాము అలా జరిగినప్పుడు వారిపాషిక పోరాటానికి అన్ని తరగతుల అండదండలూ లభించగలవు.

ముర్రార్జీ ప్రగల్భాలు

'ప్రభుత్వం అనుసరించుతున్న పన్నుల విధానం, ఆర్థిక విధానం పరిణామనవే!

'వ్యవసాయరంగంలో జరుగుతున్న విప్లవం ఫలితంగా మూడు నాలుగేళ్ళలో దేశం ఆహారవిషయంలో స్వయం సమృద్ధిని సాధించుతుంది'

అంటూ బెంగుళూరులో జరిగిన మైసూరు వర్తక సంఘ మహాసభలో ఉపన్యసించుతూ కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీదేశాయ్ ప్రగల్భాలు చెప్పుకున్నారు

మైసూరు వర్తక సంఘాధ్యక్షులు శ్రీ గంగాధరశెట్టి తమ స్వాగతోపన్యాసంలో ప్రభుత్వ విధానాలను పూర్తిగా మార్చివేయాలని డిమాండు చేశారు ప్రభుత్వ పన్నుల విధానంవల్లనే తగినంత పెట్టుబడి వనరులు లభ్యంకావడంలేదని ఆక్షేపించారు.

అతని విమర్శలకు సమాధానంగానే మొరార్జీ ప్రభుత్వ విధానాలను సమర్థించుకున్నాడు. "భాగ్యవంతులపై పన్నులతీసివేస్తే పెట్టుబడి లభ్యమౌతుందన్న" వాదనను అవహేళన చేశారు కోట్లాది జన సామాన్యం ప్రయోజనాల దృష్టితోనే సత్వరాభివృద్ధికి ప్రణాళిక అను వేశామన్నారు. పారిశ్రామికవేత్తలే ప్రస్తుత క్లిష్టపరిస్థితిని సృష్టించారని అధిక్షేపించారు.

పెట్టుబడిదారులు-కాంగ్రెసుమంత్రులమధ్య కొన్నేళ్ళుగా సాగుతున్న వాదప్రతివాదనలకు ప్రతిధ్వనిలాంటిది మొరార్జీ వాగ్వాదం. వాస్తవ పరిస్థితులను మధ్యపరచేందుకు మాత్రమే యిది సాగుతున్నది ఆచరణ ఇందుకు పూర్తిగా విరుద్ధంగా వుంటున్నది.

ఇరవయ్యేళ్ళ కాంగ్రెసుపాలనలో మూడు పంచవర్ష ప్రణాళికలద్వారా కోట్లాది ప్రజల శ్రమఫలితంగా జాతీయసంపద పెరిగింది కాని అందులో అత్యధికభాగం కొలదిమంది గుత్తవ్యాపారుల బడా పెట్టుబడిదారుల హస్తగతమయింది. దేశ సంపదలో హెచ్చుభాగం తాతా, బిర్లాలవంటి గుత్త కంపెనీలు మరింత బలపడేందుకు మాత్రమే వినియోగపడింది.

మహలనోబిస్ హజారీ కమిటీలు ప్రభుత్వానికి అందజేసిన వివేదికలే పై విషయాలను స్పష్టపరిచాయి అందుచేత ప్రభుత్వం అనుసరించిన ఆర్థిక, పన్నుల విధానాలు కోట్లాది ప్రజల శ్రేయస్సుకేనన్న మొరార్జీ వాదనలో పసలేదు

గుత్త వ్యాపారులతోనూ, బడా పెట్టుబడిదారులతోనూ ఆర్థిక మంత్రి జరిపే వాగ్వాదాలు కేవలం లాలూచీ, కుస్తీ లాంటివి మాత్రమే! ఆ సంగతి ఉభయపక్షాలకూ తెలుసు. కేవలం ప్రజలను మోసపుచ్చేందుకు మాత్రమే మొరార్జీ ప్రగల్భాలు ఉద్దేశించబడ్డాయి

సాగర్ ఆయకట్టుదార్లబుణాలపై సాంకేతిక ఛార్జీలు వేయకూడదు

నాగార్జునసాగర్ ఆయకటుదార్లు అధునాతనంగా వ్యవసాయాన్ని కొనసాగించుటకు ప్రభుత్వం యిస్తున్న రుణాలపై వివిధ పేర్లతో పలుసందర్భాలలో వసూలుచేస్తున్న రుసుములద్వారా రైతుయొక్క నడుము ఏవిధంగా విరిగిపోతున్నదో-వాస్తవంలో వ్యవసాయాభివృద్ధికి ప్రభుత్వ చర్యలు ఏవిధంగా దోహదకారి కావడంలేదో - శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య యీ వ్యాసంలో విపులంగా తెలియ జేశారు. —సం॥)

బహుశః నవంబరులో యే ప్రాజెక్టుక్రింద నీరు పడిన సంవత్సరంలో నాగార్జునసాగర్ ప్రాజెక్టుక్రింద సాగయినంత భాగం సాగయి వుంటుంది. 6 లక్షల ఎకరాలు సాగు అవుతుంది పని తలపెట్టిన గుంటూరు, నల్లగొండజిల్లాలో 1 25 000 ల ఎకరాలు సాగయింది. విజయవాడ ఇంతకన్నా అధికంగానే సాగుఅయింది మిర్చి పొగాకు వరిగ, వరి, తొగ్గు, వంటలకు నీరుపారుకోవడంలో కొంత సాగు క్రిందికి తేవడం జరిగింది. అనాజకంగా నీరు పారుకోవడం జరిగింది ఎంత నీరుమో పైపులుకూడా అంత ఎక్కువగా వందం పెంచికూడా అందనిజము. అందుకు అయి కట్టుదారులను అభినందించారి. ముందు ముందే చెల్లించారి అది పైన చెప్పినట్లు సంవత్సరానికి ముదింత పోత్సాహంఇవ్వాలి.ఎకరాకు రు. 3.50 పైచిలు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య

ఈ మొదలు మరాయత్త చేసుకొని సాగు చేసుకొనుటకు. నేల తడుపు చేసుకొనుటకు. ఎరువులు తెచ్చుకొనుటకు వ్యవసాయానికి ఎరువులు కొనుక్కొనుటకు రైతాంగానికి అప్పులు యివ్వడం జరిగింది. అగ్రికల్చరల్ రీసైనాన్సు కార్పొరేషనువారు ఆంధ్రప్రదేశ్ భూమి తనఖా బ్యాంకులు యిస్తే. వారు ప్రాథమిక భూమి తనఖా బ్యాంకులకు మరల యిస్తే వారు రైతులకు యివ్వడం జరిగింది. ఇంతవరకు సంతోషించవగింది.

అయితే రైతుకు చేరేటప్పటికి అతనికి ఆ అప్పు యీ అప్పు అంటూ ఒకదానిపై మరొకటివచ్చి చాలా భారం అయింది. ఇంతవరకు భూమి సర్వే నెంబర్లు యిచ్చినందుకు అధికార పూర్వకంగా గ్రామ కరణానికి ప్రతి ధరఖాస్తు మూడు రూపాయలు యివ్వాలి. ఆ తర్వాత ఈ భూమిపై అతడు అమ్మకాలు యేమయినా వున్నవేమో పట్టణానికి స్టాంపు ఆఫీసులో చూపించుటకు సంవత్సరానికి 1.50 పైచిలుయివ్వాలి.ఇవి 13 సంవత్సరాల క్రితంవరకు చూచుకొని తెల్పుకోవాలి. యిందుకు గరిష్ట రుసుము ఎనిమిది రూపాయలుగా తేల్చారు

అది అయిన తర్వాత భూమి తాలుకు ఆధారపడి రెండు తరగతులుగా నిర్ణయించి ఎకరాకు 200, 400 చొప్పున బాధ్యతలో ఆనాటి ఎంత వరకు అప్పు యిచ్చేవారు, యిదివరలో ఇంజనీరింగ్ సిబ్బంది లోకరైజేషను నిర్ణయించుటకు తమూపు చేసిన ప్లానుల నాధార పరచుకొని యిచ్చేవారు. అపుడు దీనికి ప్రత్యేకంగా వసూలు చేసేవారుకాదు. కాని దానిని యీ సంవత్సరం 1968 జనవరి నుండి వసూలు చేయవలసిందిగానూ ఈ పాలు వికరాలు అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ శాఖవారు నిర్ణయించుకొనారని వారికి సాంకేతిక రుసుం క్రింద ఎకరానకు మూడు రూపాయలు ఏర్పైనను చెలించవలెనని నూతన సంవత్సరం కొనుకగా రైతులపై కేంద్ర బ్యాంకువారు మోపుచూ ఆర్డరులు జారీచేశారు దీనిని నుండే తెల్పిందారి అది పైన చెప్పినట్లు సంవత్సరానికి ముదింత పోత్సాహంఇవ్వాలి.ఎకరాకు రు. 3.50 పైచిలు.

ఇంతవరకు నడుస్తున్న పద్ధతిలో పోకుండా ఎకరాకు 1968 జనవరినుండి సాంకేతిక రుసుంపేర 3.50 పైచిలు వసూలు చేయడం భరించరాని భారం. అనవసర వ్యయం అవుతున్నది. అందుకు కారణంగా ఇంతవరకు యీ అప్పుల ప్రభుత్వం ఏమనుండేవని 1.9.68 నుండి ప్రభుత్వం పెట్టుకోవడానికి అంగీకరించలేదని. వసూలు చేయక తప్పదని ప్రాథమిక బ్యాంకులకు కేంద్రబ్యాంకు ఆదేశం పంపింది. 1.1.68 నుండి 1.9.68 వరకు భూమిమీద ఇరిగేషన్ ఇంజనీరుల అంచనాతో ఎరిగేషనుపన్ను వస్తున్న పన్నుకు సమానంగా ఇవ్వవలసి వస్తుంది! ఇప్పుడు అదనంగా సర్చార్జి వేసి అసిబ్బందివ్యయం ఎకరాకు వరకు 3.50 రుద్దవలసిన వస్తేయేమి?

పాతలెక్కల ప్రకారం ప్లానుల ప్రకారం ఒకఅప్పు, రెండుగుంటల వాటానే గుర్తించి అప్పులు యివ్వకూడదా. ఈ వ్యయంతో పోతుంది కదా.

ఈ కాగితాలకు ప్రాథమిక బ్యాంకు ఆఫీసుకు ఒక్కొక్కసారి అవసరమైతే కేంద్రబ్యాంకుకు ఎన్నిసార్లు తిరగాలి. ఈ తతంగానికి పోయి ఇంత ఎంత వరకు బాధ్యతలో ఆనాటి ఎంత వరకు అప్పు యిచ్చేవారు అనేది నిర్ణయించి

రేడియో

బుధవారం జనవరి 21

శక 1889 ★ సూచి 4

విజయవాడ

357.1 మీ (840 కిలోహెర్ట్జ్)

ఉదయం: 6.00 వందేమాతరం. భక్తి గీతం ప్రసారవిశేషాలు; 6.10 భక్తిరంజని. 6.40 అం. వా: 6.45 సూక్తి ముక్తావళి; 6.50 జనాకర్షణ; 6.55 విశాఖసంగీతం; 7.00 కి. వా: 7.15 హైదరాబాద్ వలె. 7.45 హిందీ పాఠము; 8.00 అం. వా: 8.15 హిం. వా: 8.30 వాతావరణ సూచన. ప్రసార సమాప్తి.

11.45 హై. రిలే; 12.05 సమాప్తి.

మధ్యాహ్నం: 12.30 కార్మికుల కార్యక్రమము; 1.00 హై. రిలే. 1.30 అం. వా: 1.40 హిం. వా: 1.50 కి. వా: 2.00 వాతావరణ సూచన. ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5.55 స్థానిక ప్రకటనలు; 6.00 అం. వా: 6.05 ప్రాం. వా: 6.15 వాద్య సంగీతం: 6.30 ఆంధ్ర దేశపు జానపద గేయాలు: 6.45 వెలుగుబాట. 7.00 కి. వా: 7.15 నంద సమాచారం; 7.45 ఈ వెంపాట; 7.50 క్లారినెట్. వీణపువిద్వాంసులు; 8.00 'దగా పడిన చెల్లెలు'- నాటిక. రచన: అత్తలి కృష్ణారావు: 8.30 చిత్ర తరంగిణి - సిర్మ సంగీతం: 9.00 అం. వా: 9.15 ధర్మి మండి రిలే; 9.30 జాతీయ కార్యక్రమము; 9.45 ఆరిత సంగీతం: 10.00 టి. సూర్యనారాయణ - వయోలిన్; 10.30 అం. వా: 10.35 జన గణ మన. ప్రసార సమాప్తి.

హైదరాబాద్ - (ఎ)

405.4 మీ. (740 కిలోహెర్ట్జ్)

ఉదయం: 6.30 వందేమాతరం. మంగళధ్వని - కార్యక్రమ వివరణ; 6.40 అం. వా: 6.45 భక్తిరంజని; 7.00 కి. వా: 7.15 శంకరరావు: వీణా; 7.45 సూక్తి ముక్తావళి; 7.50 జనాకర్షణ; 8.00 అం. వా: 8.15 హిం. వా: 8.30 వాతావరణ సూచన. ప్రసార సమాప్తి.

11.45 ఉన్నత పాఠశాలకు - వీణా పఠనము - నాటిక. పాఠశాలతో పరిచయము; 12.05 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 12.30 కార్మికుల కార్యక్రమము 1.00 మహిళా సమాజం; 1.30 అం. వా: 1.40 చిత్రసీమ; 1.50 కి. వా: 2.00 వాతావరణ సూచన. ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5.55 స్థానిక ప్రకటనలు 6.00 అం. వా: 6.05 ప్రాం. వా: 6.15 ప్రాం. వా. ఉర్దూ: (హైదరాబాద్ - కడపటి వార్తలు); 6.25 ఉర్దూ ప్రకటనలు; 6.30 వ్యావసాయిక విషయాలు; 7.00 కి. వా: 7.15 వెలుగుబాట; 7.30 లలిత సంగీతం; 7.45 మన సంస్కృతి (ప్రసంగం); 7.50 సత్యవతి; 8.00 నాటిక - వి. రిలే. 8.30 నేటి శ్రీరామకర్మ - గ్రాంథం; 9.00 అం. వా: 9.15 ధర్మి మండి రిలే; 9.30 జాతీయ కార్యక్రమం; 9.45 చిత్రసీమ; 10.00 నేటి శ్రీరామకర్మ - గ్రాంథం; 10.30 అం. వా: 10.35 హిం. వా: 10.40 వాతావరణ సూచన - జన గణ మన. ప్రసార సమాప్తి.

కడప

333.3 మీ. (900 కిలో హెర్ట్జ్)

సాయం 5.55 నుండి రాత్రి 10.40 వరకు

కవివారమున మాత్రం

సాయం 5.55 నుండి రాత్రి 11.10 వరకు

విశాఖపట్నం

322.6 మీ. (930 కిలో హెర్ట్జ్)

సాయం 5.55 నుండి రాత్రి 10.40 వరకు

హైదరాబాద్ - (బి)

233 మీ (1360 కిలో హెర్ట్జ్)

మధ్యాహ్నం: 2.00 చిత్రపటము; 2.10 అం. వా: 2.20 సుగం సంగీత. 2.30 ఉన్నత పాఠశాలకు (ఉర్దూ) 2.50 సుగం సంగీత; 3.00 ప్రసార సమాప్తి.

రాత్రి: 8.00 చిత్రపటము; 8.30 శంకరరావు - వీణా; 9.00 సుగం సంగీత; 9.15 అం. వా. 9.30 ఉర్దూలో కార్యక్రమం. 10.00 జన గణ మన - ప్రసార సమాప్తి.

మద్రాసు - (బి)

211.3 మీ. (1420 కిలో హెర్ట్జ్)

ఉదయం: 6.27 వందేమాతరం. మంగళధ్వని; 6.30. 3 వ భక్తిగీత బోటి సమీక్ష - ఇండియా - ఆస్ట్రేలియా. 7.00 కి. వా: 7.15 భక్తిగీత సమీక్ష; 8.00 అం. వా: 8.15 భక్తిగీత సమీక్ష; 8.30 ప్రసార సమాప్తి.

9.10 భక్తిగీత సమీక్ష; 11.10 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 11.30 భక్తిగీత సమీక్ష. 1.30 అం. వా: 1.40 హిం. వా 1.50 కి. వా: 2.01 ప్రసార సమాప్తి.

(211.3 మీ (1420 కిలోహెర్ట్జ్)

సాయం 5.30 నుండి 6 05 వరకు

60.98 మీటర్ల పై గూడా

సాయంత్రము: 5.30 పాశ్చాత్య సంగీతం 6.00 అం. వా: 6.05 ప్రాంతీయ కేంద్రాలకు: 6.30 'కాల కన్య'. నాటిక. రచన: నండూరి పార్థసారథి; 7.10 కి. వా: 7.15 సంగీత మంజరి; 7.30 చిత్రగానం; 8.00 అంజలి; 8.15 గ్రాంథం; 8 45 వాద్య సంగీతం; 9.00 అం. వా. 9.15 ధర్మి మండి రిలే; 9.30 జాతీయ కార్యక్రమం; 9.45 వాద్య సంగీతం. 10.00 పాశ్చాత్య సంగీతం; 10 30 అం. వా: 10.35 వాతావరణ సూచన. జన గణ మన. ప్రసార సమాప్తి.

శ్రీకాకుళం జిల్లాను కరవు ప్రాంతంగా ప్రకటించాలి!

జిల్లా కమ్యూనిస్టుపార్టీ మహాసభ తీర్మానం

శ్రీకాకుళం, జనవరి 21

శ్రీకాకుళంజిల్లా కమ్యూనిస్టుపార్టీ 6 వ మహాసభ అత్యంత ఉత్సాహపూరితమైన వాతావరణంలో యీమాసం 17, 18 తేదీలలో పాలకొండలో జరిగింది. యీ మధ్యవరకు మార్క్సిస్టుపార్టీలో వుండి ఆ పార్టీయొక్క దుందుడుకు విధానంతో విసిగి వేసారి బయటికి వచ్చేసి తిరిగి తమ మాతృసంస్థలో చేరిన కార్యకర్తలే యీ మహాసభ నిర్వహణకు కావాల్సిన ఏర్పాట్లు చేశారు.

శ్రీకాకుళంజిల్లా కమ్యూనిస్టుపార్టీ 6 వ మహాసభ పాలకొండలో ప్రియుడు సమక్షం సత్యనారాయణ. లక్ష్మీనారాయణ. కొల్లా వెంకట్రాజు గార్ల అధ్యక్షతన జరిగింది.

జిల్లాలోని అన్ని తాలూకాలనుండి దాదాపు 40 మంది ప్రతినిధులు మహాసభలో పాల్గొన్నారు. ఇటీవల వరకు మార్క్సిస్టు పార్టీలోవుండి, వారి అంపెక్షత లాయకత్వానికి వ్యతిరేకంగా బయటికివచ్చి - కమ్యూనిస్టు పార్టీలో చేరిన ప్రియుడు టి. హనుమగిరి రావు. పడాల నర్సింగరావు యీ మహాసభకు అన్ని ఏర్పాట్లు పాలకొండలో చేశారు.

జిల్లా పార్టీ కార్యదర్శి శ్రీ అప్పాయి నాయుడు గత మహాసభ నుండి, నేటి మహాసభ వరకు జిల్లాలోని పార్టీ కార్యకలాపాలపై ఏ వేదికను ప్రవేశపెట్టారు. పైగా జిల్లాలోని ప్రస్తుత రాజకీయ, ఆర్థిక పరిస్థితులపై, వివిధ రంగాలకు చెందిన రిపోర్టులు కూడా మహాసభలో ప్రవేశపెట్టబడ్డాయి. ఈ రిపోర్టులపై ప్రతినిధులు చాలా ఉత్సాహంగా చర్చలలో పాల్గొన్నారు.

రాష్ట్రపార్టీ తరపున శ్రీ దాసరి నాగభూషణరావు మహాసభలో జాతీయ అంతర్జాతీయ విషయాలపై రిపోర్టు యిచ్చారు. శ్రీ దాసరి యిచ్చిన రిపోర్టు ప్రతినిధులను ఎంతో ఉత్తేజపరిచింది.

కౌన్సిల్ ఎన్నిక

అనంతరం 14 మందితో నూతనంగా కౌన్సిల్ ఎన్నుకొన్నారు. యింకా మరికొన్ని రిపోర్టులు కోల్పోవ చేయవలసివుంటుంది కనుక కౌన్సిల్ సమావేశం త్వరలో జరగాలని - జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ సుందర విశ్వనాథరావు కమిటీ సభ్యులు శ్రీ పొన్నగంటి అప్పారావు జిల్లా సమితి సభ్యులు శ్రీ పోలాకి వెంకయ్య గ్రామాల కార్యదర్శి శ్రీ మీరాంశెట్టి వెంకయ్య తదితరులు యీ మాసం 10 వ తేదీన గ్రామంలో విధి సమావేశాలు పూనుకున్నారు. శ్రీ కవలెర రాయప్ప అనే ఒక పేదరైతు యిచ్చిన 10 మూటల ధాన్యంతో యీ కార్యక్రమం ప్రారంభమైంది.

గ్రామంలో 3 సేర్ల జొన్న కట్టిన నాడాను వంటం జరుపుతున్నారు. పేరంపాళ్ళకు కోసిన విధంగా పార్టీసభికి విందాను ఇవ్వగా అప్పటికప్పుడే రు. 35/- వసూలు అయింది. రు. 107/-, వాగ్దానాలు వచ్చాయి. 3 వందల వ్యవసాయ కార్మికులుండగా ఒక్కటి మాత్రం లేదనకుండా మానేసు - తప్పక వాగ్దానం యిచ్చింది. విధి సమావేశ కార్యక్రమం యింకా కొనసాగుతూ వుంది.

పొద్దుటూరు తా॥ పార్టీవిధితై

కార్యకర్తలలో పెల్లివిరుస్తున్న ఉత్సాహం

ప్రొద్దుటూరు జనవరి 20

కడపజిల్లా, ప్రొద్దుటూరు తాలూకా కొర్రపాడు గ్రామం కమ్యూనిస్టులకు, వ్యవసాయకూలీ సంఘం ఆధ్వర్యాన 38 మంది వ్యవసాయకూలీలు ఇటీవల కొన్నవాన్ని కోతకోసి. వచ్చిన కూలీ మొత్తం రు. 72/- పార్టీ నిధికి సమర్పించారు.

అదేగ్రామంలో శ్రీమతి కమ్మర చెన్నమ్మ ప్రత్యేకంగా తన సొంతఖర్చుతో సుమారుగా 15 మందితో ఏర్పాటుకొని ఒక ఎకరా వరి కోత కోసి వచ్చిన కూలి మొత్తం 56 శేర్లు పార్టీ నిధికి సమర్పించింది.

శ్రీమతి కమ్మర చెన్నమ్మ పార్టీసభ్యురాలు కాకపోయినా, ధర్మికి జరిగిన మహాయాత్రలో పాల్గొనడం మాత్రం తప్పకుండా యీ ప్రకటనీయమైన కృషికి తంతమేర్పాట్లు చెప్పింది.

పల్లవోలులో

ఇదే తాలూకా పల్లవోలు గ్రామ కమ్యూనిస్టులు అధ్యర్థాన 25 మంది వ్యవసాయ కార్మికులు వరికోత కోసి వచ్చిన కూలి మొత్తం 100 శేర్లు వరిధాన్యం పార్టీనిధికి సమర్పించారు. (సి. వి.)

"భారతీయ లోక్ దళ్"

ఏర్పాటు చేస్తున్నట్టు హుమాయూన్ కబీర్ ప్రకటన

కలకత్తా జనవరి 21

భారతీయ లోక్‌దళ్ స్వాతంత్ర్యాలకు అధిక భారత స్థానంలో పార్టీ ఏర్పరచినట్లు ఒక పత్రికను ఏర్పాటు చేస్తానని ప్రొఫెసర్ హుమాయూన్ కబీర్ నేడు ఇక్కడ పత్రికా విలేకరులకు తెలియజేశారు.

ఈ మహాసంఘంవారు అయిన అధ్యక్షుడు కిందికోర్టులో ఎర్పడిస్తారు. ఈ సమావేశం ఫిబ్రవరి రెండవ వారంలో జరుపుతారని తెలియవచ్చింది.

కనిగిరి ఇస్కాన్ సర్వసభ్య సమావేశం

కనిగిరి, జనవరి 19

నెల్లూరుజిల్లా, కనిగిరి పట్టణం ఇంతోటోనియట్ హాంస్కృతిక సంస్థ సభ్యుల సమావేశం యీ నెల 17 వ తారీఖున జరిగింది. కనిగిరి సంస్థాపక సమితి అధ్యక్షులు శ్రీ వన్నా వెంకయ్య నాయుడు అధ్యక్షత వహించారు.

ఆంధ్రప్రదేశ్ ఇస్కాన్ సమితి కార్యదర్శి శ్రీ వి. వి. నరసింహారావుగారు, కందుకూరు బ్రాంచి సమితి కార్యదర్శి శ్రీ కె. నవరత్నరెడ్డి మరియు ఇస్కాన్ ఆశయాలపై ప్రసంగించారు. గుంటూరులో జరుగబోవు జాతీయ సమావేశములపై వివరంగా ప్రసంగించారు.

శ్రీ వన్నా వెంకయ్యనాయుడు అధ్యక్షుడుగాను, శ్రీయుతులు తక్కా అంజనేయులు నగరకంటి జనమయ్య, కె. గురుస్వామిరెడ్డి ఉపాధ్యక్షులుగాను, శ్రీ వి. వి. సుబ్బారెడ్డి కార్యదర్శిగాను, శ్రీయుతులు టి. సుబ్బయ్య, మహమ్మద్ యస్. ఖాసిం సాహెబ్, యస్. రావూఫ్ సహాయకార్యదర్శులుగాను, డాక్టరు కె. వెంకటరెడ్డి కోశాధికారిగాను, మరికొంతమంది కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకొనడం జరిగింది.

శ్రీ వెంకటరత్నం నాయుడు డా॥ వెంకటరెడ్డి ఖాసింసాహెబ్ గార్లను గుంటూరు మహాసభకు ప్రతినిధులుగా 10 మందిని వరిశం ఉలుగా మహాసభకు ఎన్నుకొన్నది.

అన్నాదొరై విజయవాడ రాక ఈ నెల 28 న

విజయవాడ, జనవరి 19

విజయవాడ పట్టణ డి. యం. కె పార్టీ అధ్యక్షులైన యీనెల 28 వ తారీఖు ఇక్కడ జరగబోయే బహిరంగసభకు హాజరగుతారని సమాచారం తెలియజేశారు. సోవియట్ అధ్యక్షులు, ఏడీసీటంతకోసిందా వ్యవహరిస్తున్నందున, కలెక్టర్ వెంబడే. యీనెలయందు జోక్యం చేసుకోవలసి తరుణం తీసుకోవాలని కోరారు.

అల్లూరి, జిల్లాసుంద గ్రామ రిపబ్లిక్ పాలంలో సర్వేనెం 172లో ని పంతంతోటు గ్రామములో ఆదివారం అనుకరించుచున్నట్లు తెలియజేశారు. దాదాపు రాలు సంవత్సరముల నుండి. శ్రీ బొమ్మనేని వారిగారియొక్క అనేక కిలోతనిలనుండుచు. పదకొండింతలోపు వలసిన్నూలు అమ్మకొని. ఎకరంకాలే ఎన్నరకు. యీ సంవత్సరంలో కలెక్టర్ జోక్యంచేసి కొంత అవారిగా ఎకరం అనుభవించుచు హక్కుని పునర్ధరించాలని కూడాకాలాలా ప్రభుత్వసంకార్యదర్శి - కలెక్టరును కోరినారు.

కలెక్టర్ వద్దకు రైతు నాయకుని రాయబారం

కందుకూరు జనవరి 19

నెల్లూరు జిల్లా కలెక్టర్ కందుకూరుకు వచ్చిన సందర్భంలో - కందుకూరు తాలూకా రైతుసంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ కె నవరత్నరెడ్డి. కలుసుకొని. పశ్చిమగుంట గ్రామములో రేడియోస్టేషన్ నడపడం వలన చేయబడుతుంటే యీ విషయం కలెక్టర్ వెంబడి. యీ విషయంలో జోక్యం తీసుకుని తగు చర్యలు తీసుకోవాలని కోరినారు.

